కె.వి.కృష్ణారెడ్డి,, జె.డి.హెచ్.ఎస్., రమణక్కపేట, తూర్పుగోదావరి జిల్లా.

# 1. భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

పేరు: ................................................................................................................................తరగతి: ........................................తేది: ........................

**విషయ అవగాహన** 2X4=8

1. పశ్చిమాన ఉన్న గుజరాత్ లో కంటే అరుణాచల్ ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటలముందు అవుతుంది. కానీ గడియారాలు ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకని?

2. భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయి?

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** 1X2=2

3.భారత దేశ అభివృద్ధిలో హిమాలయాలు ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి.వాఖ్యానించండి?

**సమాచార నైపుణ్యాలు** 3X1=3

4.భారత దేశ పటంలో క్రింది వానిని గుర్తించండి?

1.కె2 శిఖరం 2.దక్కన్ పీఠభూమి 3.ఆరావళి పర్వతాలు




**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** 1X2=2

5.ఆర్కిటిక్ వృత్తంలో మీ ప్రాంతం ఉందని ఊహించుకుంటే మీ జీవితంలో ఎలాంటి మార్పులు వస్తాయో తెల్పండి?

**పట నైపుణ్యాలు** 3X1=3

6. భారత సరిహద్దులను చూపించే పటంలో కింది వాటిని గుర్తించండి

1.భారత ఎడారి 2.పశ్చిమ కనుమలు 3.లక్షద్వీప దీవులు.

**ప్రశంస-అభినందన-సున్నితత్వం** 1X2=2

7.హిమాలయాల యొక్క గొప్పదనాన్ని ప్రశంసించండి?

## 2. అభివృద్ధి భావనలు

### నిరంతర సమగ్ర మూల్యాంకనం

పేరు: ........................................................................................................................ తరగతి: ....................తేది: ........................

**విషయ అవగాహన** 2X4=8

1. వివిధ దేశాలను వర్గీకరించటంలో ప్రపంచబ్యాంకు ఉపయోగించే ముఖ్యమైన ప్రామాణికాలు ఏమిటి? పై ప్రామాణికాలలో ఏమైనా పరిమితులు ఉంటే వాటిని పేర్కొనండి.

2. "సగటు" ఎందుకు ఉపయోగిస్తాం? దీనిని ఉపయోగించటంలో ఏమైనా పరిమితులున్నాయా? అభివృద్ధికి సంబంధించి మీ సొంత ఉదాహరణను తీసుకుని దీనిని వివరించండి.

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** 1X2=2

3. ఎనిమిదవ తరగతి పాఠ్యపుస్తకంలో మీరు విద్యాహక్కు చట్టం గురించి చదివారు. 6-14 సంవత్సరాల బాలలకు ఉచిత విద్యకు హక్కు ఉందని ఈ చట్టం పేర్కొంటోంది. పరిసర ప్రాంతాలలో తగినన్ని పాఠశాలలు నిర్మించేలా అర్హులైన టీచర్లను నియమించేలా, అవసరమైన సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం చూడాలి. మీరు ఈ అధ్యాయంలో చదివినది మీకు తెలిసిన దాన్నిబట్టి (i) బాలలకు (ii) మానవ అభివృద్ధికి ఈ చట్టం ఎలాంటి ప్రాధాన్యత కలిగి ఉందో చర్చించండి. గోష్ఠి నిర్వహించండి.

**సమాచార నైపుణ్యాలు** 3X1=3

4. పట్టిక 2.6 లో ఉన్న వివరాల ఆధారంగా కింది వాటిని పూరించండి:

A. ఆరు సంవత్సరాలు పైబడిన ప్రతి 100 మంది ఆడపిల్లల్లో హిమాచల్ ప్రదేశ్ లో 1993లో *39* మంది ఆడపిల్లలు ప్రాథమిక స్థాయి దాటి చదివారు. 2006 నాటికి ఇది వందలో *60* మందికి చేరుకుంది. భారతదేశం మొత్తం మీద 2006లో ప్రాథమిక స్థాయి దాటి చదివిన మగపిల్లల సంఖ్య వందలో *57* మాత్రమే.

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** 1X2=2

5. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఎందువలన?

**పట నైపుణ్యాలు** 3X1=3

6. ప్రపంచ పటంలో క్రింది వానిని గుర్తించుము?




**ప్రశంస-అభినందన-సున్నితత్వం** 1X2=2

7. బాలికా విద్యకు సంబంధించిన నినాదాలు వ్రాయండి?

## 3.ఉత్పత్తి, ఉపాధి

### నిరంతర సమగ్ర మూల్యాంకనం

**పేరు:** ............................................................................ **తరగతి:** .................... **తేది:** ........................

**విషయ అవగాహన** **2X4=8**

**1. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనా?**

**2. సేవారంగం ఇతర రంగాలకంటే ఎలా భిన్నమైనది? కొన్ని ఉదాహరణలతో వివరించండి.**

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** **1X2=2**

3.పేజి నెం 33 లోని నాల్గవ పేరాలోని "గత 50 సంవత్సరాలలో ...భిన్నంగా ఉందా ?దీనిపై మీ అభిప్రాయం వ్రాయండి?

**సమాచార నైపుణ్యాలు** **3X1=3**

**పట్టికను బార్ గ్రాఫ్ రూపంలో చూపండి**

| రంగాలు | మొత్తం కార్మికులు |
|---|---|
| వ్యవసాయ రంగం | 53 |
| పారిశ్రామిక రంగం | 22 |
| సేవా రంగం | 100 |

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** **1X2=2**

**5. ఈ అధ్యాయంలో మనం చూసిన ప్రతి రంగంలో స్థూల జాతీయోత్పత్తిలోనూ, ఉపాధిలోనూ దృష్టి ఎందుకు కేంద్రీకరించాలి? ఇంకా పరిశీలించాల్సిన ఇతర అంశాలు ఏమైనా ఉన్నాయా? చర్చించండి.**

**పట నైపుణ్యాలు** **3X1=3**

**పటం లో గల వివిధ రంగాలను గుర్తించి వ్రాయండి?**



**1**....................................................... **2**...........................................**3.-**........................................... **4.-**...............................................

**ప్రశంస-అభినందన-సున్నితత్వం** **1X2=2**

7.దేశానికి వెన్నెముక అయిన "రైతన్న" కష్టాన్ని ప్రశంసించండి?

## 4. భారతదేశ శీతోష్ణస్థితి

### నిరంతర సమగ్ర మూల్యాంకనం

**పేరు:** ........................................................................................................................................... **తరగతి:** ....................**తేది:** ........................

**విషయ అవగాహన** **2X4=8**

**1. భారతదేశ శీతోష్ణ స్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి.**

**2. AGW విషయంలో అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలేమిటి?**

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** **1X2=2**

**3.పేజి నెం 53 లోని 4వ పేరాలోని "ఇంతక ముందు భూమి వేడెక్కడానికి .....కారణం మనవ చర్యలే "వరకు చదివి వ్యాఖ్యానించండి?**

**సమాచార నైపుణ్యాలు** **3X1=3**

**4. కింది క్లైమోగ్రాఫ్ లను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి**




**i. ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది?**

**ii. ఏ నెలలలో అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి?**

**iii. జూన్, అక్టోబర్ ల మధ్య గరిష్ఠ వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది?**

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** **1X2=2**

**5. భూగోళం వేడెక్కడంలో శీతోష్ణస్థితిలో మార్పులు ఏవిధంగా కారణమవుతాయి? భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి కొన్ని చర్యలను సూచించండి.**

**పట నైపుణ్యాలు** **3X1=3**

**6. భారతదేశ భౌగోళిక పటంలో కింది వానిని గుర్తించండి:**




**(i) 40° సెం. గ్రే. కన్నా ఎక్కువ సంవత్సర సగటు ఉష్ణోగ్రతను నమోదు చేసిన ప్రాంతాలు.**

**(ii) 10° సెం.గ్రే. కన్నాతక్కువ సంవత్సర సగటు ఉష్ణోగ్రతను నమోదు చేసిన ప్రాంతాలు.**

**(iii) భారతదేశంపై వీచే నైరుతి ఋతుపవనాల దిశామార్గం**

**ప్రశంస-అభినందన-సున్నితత్వం** **1X2=2**

7.పర్యావరణ పరిరక్షణ నినాదాలను వ్రాయండి?

**5. భారత దేశ నదులు , నీటి వనరులు**

**నిరంతర సమగ్ర మూల్యాంకనం**

**పేరు:** ............................................................................................................ **తరగతి:** ..................**తేది:** ......................

**విషయ అవగాహన** **2X4=8**

**1. నీటి వనరుల విషయంలో అంతర్గత బాహ్య ప్రవాహాల ప్రక్రియలను వివరించండి?**

**2. నీటి సంరక్షణను మెరుగుపరచుటకు హివారే బజారు వ్యవసాయంలో ఏ పద్ధతులపై నియంత్రణ విధించారు?**

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్ధం చేసుకుని వ్యాఖ్యానించుట** **1X2=2**

**3.వ్యవసాయం, పరిశ్రమలు వంటి వివిధ సందర్భాలలో భూగర్భ జలాల వినియోగంను సమర్ధించేవ్యతిరేకించే వాదనలను పేర్కొనండి?**

**సమాచార నైపుణ్యాలు** **3X1=3**

**4. మీకు INTERNET అందుబాటులో వుంటే www.aponline.gov.in లోకి వెళ్లి ఆంధ్రప్రదేశ్ నీళ్ళు భూమి ,చెట్ల సంరక్షణ చట్టం గురించి మరింత తెలుసుకోండి?**

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** **1X2=2**

**5. మీ ప్రాంతంలో ఏయే అవసరాలకు నీటిని కొనుగోలు అమ్మకం జరుగుతోంది? దీనిపై నియంత్రణలు ఉండాలా?**

**పట నైపుణ్యాలు** **3X1=3**

**6.భారత దేశ పటంలో కింది వానిని గుర్తించండి?**

**1.నర్మదా నది 2.గోదావరి 3.లూనీ నది**




**ప్రశంస-అభినందన-సున్నితత్వం** **1X2=2**

**7.నీటి పొదుపు కు సంబందించిన నినాదాలు వ్రాయండి?**

# 6. ప్రజలు

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

**పేరు:** .................................................................................................................................................. **తరగతి:** ..................... **తేది:** ........................

**విషయ అవగాహన** **2X4=8**

**1. భారతదేశ అక్షరాస్యతను ఇతర దేశాలతో పోల్చండి. బ్రెజిల్, శ్రీలంక, ఆఫ్రికా, నేపాల్, బంగ్లాదేశ్, నార్వే, చిలీ, ఇండోనేషియా. ఎటువంటి సారూప్యాలు , తేడాలు మీరు గమనించారు?**

**2. ఆంధ్రప్రదేశ్ లోని ఏ ప్రాంతాలలో జనసాంద్రత ఎక్కువ? దానికి కారణాలేమిటి?**

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** **1X2=2**

**3.ఒక్కరు లేదా వద్దు అనే చైనా దేశ జనాభా నినాదం పై వ్యాఖ్యానించుము?**

**సమాచార నైపుణ్యాలు**

1.హర్యానాలో లింగ నిష్పత్తి -1000:870.

2.పంజాబ్ లో లింగ నిష్పత్తి - 1000:880.

3.ఆంధ్ర ప్రదేశ్ లో లింగ నిష్పత్తి - 1000:970.

**పై వివరాలను బార్ గ్రాఫ్ రూపంలో చూపండి?**



**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** **1X2=2**

**5. లింగ నిష్పత్తి చాలా ఎక్కువగాని చాలా తక్కువగాని ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?**

**పట నైపుణ్యాలు** **3X1=3**

**6.ఆంధ్రప్రదేశ్ పటం నందు కింది వానిని గుర్తించుము.**




**1.అమరావతి**

**2.శ్రీకాకుళం**

**3.చిత్తూరు**

**ప్రశంస-అభినందన-సున్నితత్వం** **1X2=2**

7.జనాభా నియంత్రణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రశంసించండి?

# 7. ప్రజలు_నివాస ప్రాంతాలు

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

పేరు: ........................................................................................................................ తరగతి: ...................తేది: .........................

**విషయ అవగాహన** 2X4=8

1.స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవటంతో మానవ జీవనశైలి ఎలా మారింది?

2. ప్రదేశం, పరిస్థితి అంశాలను నిర్వచించండి. మీరు ఉంటున్న ప్రాంతం నుంచి ఒక్కొక్క ఉదాహరణ ఇవ్వండి.

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** 1X2=2

3.92 వ పేజి లోని చివరి పేరా "ఆ విధంగా....మారుతూ ఉన్నాయి"వరకు చదివి వ్యాఖ్యానించండి?

**సమాచార నైపుణ్యాలు** 3X1=3

4.క్రింది పట్టికను పూరింపుము.

| విమానాశ్రయ నగరం | విమానాశ్రయం పేరు |
|---|---|
| 1.లండన్ | |
| 2.ఢిల్లీ | |
| 3.థాయిలాండ్ | |

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** 1X2=2

5.మీరు నివసించే ప్రాంతాన్ని గత 10 సంవత్సరాల నుండి ఏ ఏ కారకాలు ప్రభావితం చేసాయో కనుక్కోండి?

**పట నైపుణ్యాలు** 3X1=3

6.భారత దేశ పటంలో క్రింది వానిని గుర్తించుము




1.బెంగుళూరు

2.కోల్ కతా

3.ఢిల్లీ

**ప్రశంస-అభినందన-సున్నితత్వం** 1X2=2

7.స్వచ్ఛ భారత్ నినాదాలను కొన్నింటిని వ్రాయండి?

# 8. ప్రజలు, వలసలు

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

పేరు: ............................................................................................................................ తరగతి: ....................తేది: ........................

**విషయ అవగాహన** 2X4=8

1. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళటం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుంది?

2. వృత్తి నైపుణ్యం ఉన్నవాళ్ళే అభివృద్ధి చెందిన దేశాలకు ఎందుకు వలస వెళ్లగలుగుతున్నారు? నైపుణ్యం లేని కార్మికులు ఈ దేశాలకు ఎందుకు వెళ్ళలేరు?

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** 1X2=2

3.వలస కుటుంబాలలోని అధిక శాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు?దీనితో మీరు ఏకీభవిస్తారా?మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి?

**సమాచార నైపుణ్యాలు** 3X1=3

4.మీ ప్రాంతంలో గల వ్యవసాయేతర పనుల జాబితాను పట్టిక రూపంలో వ్రాయండి?

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** 1X2=2

5. వలస వెళ్ళిన వాళ్ళు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా/ సమస్యలకు కారణం అవుతారా? మీ సమాధానానికి కారణాలు ఇవ్వండి.

**పట నైపుణ్యాలు** 3X1=3

6.ప్రపంచ పటం నందు కింది ప్రాంతాలను గుర్తించుము.




1.సౌదీ అరేబియా 2.అమెరికా 3.బంగ్లాదేశ్

**ప్రశంస-అభినందన-సున్నితత్వం** 1X2=2

7.వలసల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందించండి?

కె.వి.కృష్ణారెడ్డి,, జె.డి.హెచ్.ఎస్., రమణక్కపేట, తూర్పుగోదావరి జిల్లా..

## 9. రాంపురం : గ్రామ ఆర్థికవ్యవస్థ

### నిరంతర సమగ్ర మూల్యాంకనం

పేరు: ........................................................................................................................తరగతి: ..................తేది: .......................

**విషయ అవగాహన** **2X4=8**

**1.మధ్యతరగతి , పెద్దరైతులకు , వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి ఎలా సమకూరుతుంది? చిన్నరైతులకూ వీళ్ళకూ మధ్య ఉన్న తేడా ఏమిటి ?**

**2. ఏ షరతులమీద తేజ్ పాల్ నుంచి సవిత అప్పు పొందింది? తక్కువ వడ్డీకి బ్యాంకు నుంచి రుణం లభిస్తే సవిత పరిస్థితి భిన్నంగా ఉండేదా?**

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** **1X2=2**

**3. ఉత్పత్తికి, ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన నీరు ఒక సహజ వనరు. ఇప్పుడు నీటిని పొందటానికి దీని వినియోగానికి ఎక్కువ పెట్టుబడి అవసరం అవుతోంది. ఈ వాక్యాలను వివరించండి.**

**సమాచార నైపుణ్యాలు** **3X1=3**

**4.మీ ప్రాంతంలోని ఇద్దరు కూలీలతో మాట్లాడండి. ఇందుకు వ్యవసాయ కూలీలను గానీ, భవన నిర్మాణంలో పని చేసేవాళ్ళను గానీ ఎంచుకోండి. వాళ్ళకు ఎంత కూలీ లభిస్తోంది? వాళ్ళకు నగదు రూపంలో చెల్లిస్తారా, వస్తురూపంలోనా? వాళ్ళకు క్రమం తప్పకుండా పని దొరుకుతుందా? వాళ్ళు అప్పుల్లో ఉన్నారా?**

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** **1X2=2**

**5. గోసాయిపూర్, మజాలి అనేవి ఉత్తర బీహార్ లోని రెండు గ్రామాలు. రెండు గ్రామాలలోని 850 కుటుంబాలనుంచి 250 కంటే ఎక్కువ మగవాళ్ళు పంజాబ్ లేదా హర్యానా గ్రామీణ ప్రాంతాలలో, లేదా ఢిల్లీ, ముంబయి, సూరత్, హైదరాబాదు, నాగపూర్ వంటి నగరాలలో పనిచేస్తున్నారు. ఇలా వలస వెళ్ళటం భారతదేశమంతటా గ్రామాలలో సాధారణమే. ప్రజలు ఎందుకు వలస వెళతారు? (గత అధ్యాయానికి మీ ఊహను జోడించి) గోసాయిపూర్, మజాలి గ్రామాల నుంచి వలస వెళ్ళిన వాళ్ళు ఆయా ప్రాంతాలలో ఏ పని చేస్తారో రాయండి.**

**పట నైపుణ్యాలు** **3X1=3**

**6.పటం ఆధారంగా వ్యవసాయ రంగంలో పశు సంపద పాత్రను వివరించండి?**



**ప్రశంస-అభినందన-సున్నితత్వం** **1X2=2**

7.సేంద్రియ ఎరువుల వలన కలుగు లాభాలను అభినందించండి?

కె.వి.కృష్ణారెడ్డి,, జె.డి.హెచ్.ఎస్., రమణక్కపేట, తూర్పుగోదావరి జిల్లా..

## 10. ప్రపంచీకరణ

### నిరంతర సమగ్ర మూల్యాంకనం

**పేరు:** ........................................................................................................................ **తరగతి:** ...................**తేది:** ........................

**విషయ అవగాహన** **2X4=8**

**1.విదేశీ పెట్టుబడి, వాణిజ్యాలపై భారత ప్రభుత్వం అవరోధాలు కల్పించడానికి గల కారణాలు ఏమిటి?ఈ అవరోధాలను తొలగించాలని అది ఎందుకు అనుకుంది?**

**2.”ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు”ఈ వాక్యాన్ని వివరించండి?**

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** **1X2=2**

**3.ఇద్దరు వ్యక్తులు వాదించుకోవడం మీరు వింటున్నారు.ఒకరు ప్రపంచీకరణ మన దేశ అభివృద్ధిని కుంటుపరుస్తుందని అంటున్నారు.మరొకరు భారతదేశం అభివృద్ధి చెందటానికి ప్రపంచీకరణ సహాయపడుతుందని అంటున్నారు.ఈ వాదనలను మీరు ఎలా సమర్థిస్తారు?**

**సమాచార నైపుణ్యాలు** **3X1=3**

**4.మీ ఇంట్లో వాడుతున్న వివిధ విదేశీ వస్తువులను పట్టిక రూపంలో వ్రాయండి?**

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** **1X2=2**

**5.ప్రపంచీకరణ భవిష్యత్తు లో కూడా కొనసాగుతుంది ఇప్పటి నుంచి 20 ఏళ్ళలో ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించండి.మీ ఊహలకు కారణాలు పేర్కొనండి?**

**పట నైపుణ్యాలు** **3X1=3**

**6.ప్రపంచ పటంలో కింది వానిని గుర్తించండి? 1.చైనా 2.జపాన్ 3.బ్రెజిల్**




**ప్రశంస-అభినందన-సున్నితత్వం** **1X2=2**

**ప్రపంచీకరణ నేపథ్యంకు సంబందించి ఊహాత్మక వ్యాఖ్య వ్రాయండి?**



# 11. ఆహార భద్రత

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

పేరు: ........................................................................................................................................ తరగతి: ....................తేది: ........................

**విషయ అవగాహన** 2X4=8

1. ఆహార ఉత్పత్తి మరియు ఆహార భద్రతల మధ్య సంబంధాన్ని వివరించుము?

2. "ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు' ఈ వ్యాఖ్యానికి మద్దతుగా వాదనలు పేర్కొనండి?

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** 1X2=2

3.పేజి నెం 151 లో గల చివరి పేరాలోని "భారత దేశ ...మోతాదు వేరు "వరకు చదివి వ్యాఖ్యానించండి?

**సమాచార నైపుణ్యాలు** 3X1=3

4. వారం రోజులుగా మీ కుటుంబ ఆహారపు అలవాట్లను విశ్లేషించండి దాంట్లోని పోషకాలను వివరించటానికి ఒక పట్టికను తయారు చేయండి?

**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** 1X2=2

5. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఒక సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిందని అనుకుందాంఆ సంవత్సరంలో ఆహార ధాన్యాల లభ్యత పెరగటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలి?

**పట నైపుణ్యాలు** 3X1=3

6.భారత దేశ పటంలో క్రింది వానిని గుర్తించుము?




1.కర్ణాటక
2.గుజరాత్
3.,మహారాష్ట్ర

**ప్రశంస-అభినందన-సున్నితత్వం** 1X2=2

7.ఆహార భద్రత గురించి ఇటువంటిదే ఒక పోస్టరు తయారుచేయండి? AS6

## 12. సమానత — సుస్థిర అభివృద్ధి

## నిరంతర సమగ్ర మూల్యాంకనం

పేరు: ........................................................................................................................................ తరగతి: ....................తేది: ........................

**విషయ అవగాహన** **2X4=8**

1. జలసింధి గ్రామ ప్రజలు తమ ఊరినుంచి తరలి వెళ్ళటాన్ని ఎందుకు తిరస్కరించారు?

2. వాతావరణ మార్పు ప్రభావం అన్ని దేశాలపై ఉంటుందని ఎందుకనుకుంటున్నారు?

**ఇచ్చిన పాఠ్యాంశం చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట** **1X2=2**

3.పేజి నెం 169 లో గల “చిప్కో ఉద్యమం “అంశాన్ని చదివి వఖయానించండి?

**సమాచార నైపుణ్యాలు** **3X1=3**

4.ఈ పుస్తకం గురించి నీవు తెలుసుకున్న అంశాలను తెల్పుము?




**సామాజిక అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట** **1X2=2**

5. ఖనిజాలు, ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించటం వల్ల భవిష్యత్ అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి. మీరు ఏకీభవిస్తారా?

**పట నైపుణ్యాలు** **3X1=3**

6.భారత దేశ పటంలో నర్మదా నది ని సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్,ఉత్తరాఖండ్ ను గుర్తించండి?




**ప్రశంస-అభినందన-సున్నితత్వం** **1X2=2**

7.“స్థానిక జన జీవనానికి, జీవనోపాధులకు, పరిసరాలతో సహజీవనం చేసే జీవన విధానానికి పర్యావరణం చాలా ముఖ్యమైనది.” వివరించండి.